**భారతదేశం-జపాన్ ఎకనామిక్ ఫోరమ్‌లో పాల్గొన్న ప్రధాన మంత్రి (ఆగస్ట్ 29, 2025)**

ఆగస్ట్ 29, 2025

టోక్యోలో 29 ఆగస్ట్ 2025 నాడు కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ మరియు కిడాన్రెన్ [జపాన్ వ్యాపార సమాఖ్య] ద్వారా నిర్వహించబడిన భారతదేశం-జపాన్ ఎకనామిక్ ఫోరమ్‌కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మరియు జపాన్ ప్రధాన మంత్రి, గౌరవనీయులైన శ్రీ షిగేరు ఇషిబా హాజరయ్యారు. భారతదేశం-జపాన్ బిజినెస్ లీడర్స్ ఫోరం CEOలతో సహా భారతదేశం మరియు జపాన్ నుండి పారిశ్రామిక రంగంలోని ప్రముఖ వ్యక్తులు  సమావేశంలో పాల్గొన్నారు.

2. ప్రధాన మంత్రి తన ప్రసంగంలో, భారతదేశం-జపాన్ ప్రత్యేక వ్యూహాత్మక మరియు ప్రపంచవ్యాప్త భాగస్వామ్యం యొక్క విజయం గురించి, ముఖ్యంగా పెట్టుబడి, తయారీ మరియు సాంకేతిక రంగాలలో ద్వైపాక్షిక సహకారం గురించి ప్రధానంగా పేర్కొన్నారు.  భారతదేశంలో తమ ఉనికిని మరింత మెరుగుపరచడానికి జపనీస్ కంపెనీలకు ఆహ్వానం పలుకుతూ, భారతీయ వృద్ధి వారికి అద్భుతమైన అవకాశాలను అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.  ప్రస్తుత అస్థిరమైన ప్రపంచ ఆర్థిక స్థితి దృష్ట్యా విశ్వసనీయ స్నేహితుల మధ్య ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింతగా బలపరచడం ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంటుంది అని ఆయన పేర్కొన్నారు.  రాజకీయ స్థిరత్వం, విధాన అంచనా, సంస్కరణల పట్ల మరియు వ్యాపార ప్రయత్నాలను సులభతరం చేయడానికి గల నిబద్ధత భారతీయ మార్కెట్లో పెట్టుబడిదారులకు కొత్త విశ్వాసాన్ని ఇచ్చిందని, ఇటీవల ప్రపంచ ఏజెన్సీలు అందించిన భారతదేశపు క్రెడిట్ రేటింగ్ నవీకరణలో ఇది పూర్తిగా ప్రతిబింబిస్తుందని ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు.

3. భారతదేశం మరియు జపాన్ మధ్య అత్యాధునిక సాంకేతికతలు, తయారీ, పెట్టుబడులు మరియు మానవ వనరుల మార్పిడిలలో సహకారం కొరకు గల విస్తృత అవకాశాల గురించి వివరిస్తూ, భారతదేశం ప్రపంచ వృద్ధికి సుమారు 18% తోడ్పాటు అందిస్తుందని మరియు రాబోయే కొన్ని సంవత్సరాల్లో ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు.  పరస్పర ప్రయోజనాలు గల రెండు ఆర్థిక వ్యవస్థలను దృష్టిలో ఉంచుకుని, మేక్ ఇన్ ఇండియా మరియు ఇతర కార్యక్రమాల కోసం జపాన్ మరియు భారతదేశం మధ్య మరింత వ్యాపార సహకారం కోసం గల ఐదు కీలక అంశాలను ఆయన ప్రధానంగా పేర్కొన్నారు.  అవి: i]తయారీ - బ్యాటరీలు, రోబోటిక్స్, సెమీకండక్టర్లు, నౌక-నిర్మాణం మరియు న్యూక్లియర్ ఎనర్జీ రంగాలలో; ii] AI, క్వాంటమ్ కంప్యూటింగ్, స్పేస్ మరియు బయోటెక్‌తో సహా సాంకేతికత మరియు ఆవిష్కరణలో సహకారం; iii] గ్రీన్ ఎనర్జీ రూపాంతరం; iv]

రవాణా, హై స్పీడ్ రైల్ మరియు లాజిస్టిక్స్‌తో సహా అత్యాధునిక మౌలిక సదుపాయాలు; మరియు iv] నైపుణ్య అభివృద్ధి మరియు ప్రజల మధ్య పరస్పర సంబంధాలు. ప్రధాన మంత్రి యొక్క పూర్తి వ్యాఖ్యలను ఇక్కడ చూడవచ్చు [Link]

4. ప్రధాన మంత్రి ఇషిబా తన ప్రసంగంలో, స్థితిస్థాపక సరఫరా గొలుసులను నిర్మించడానికి భారతీయ ప్రతిభ మరియు జపనీస్ సాంకేతికత మధ్య భాగస్వామ్యాలను ఏర్పాటు చేయడంలో జపనీస్ కంపెనీల ఆసక్తి గురించి పేర్కొన్నారు. ఆయన భారతదేశం మరియు జపాన్ మధ్య మూడు ప్రాధాన్యతలను వివరించారు: P2P భాగస్వామ్యాలను బలోపేతం చేయడం, సాంకేతికత, పర్యావరణ హిత చర్యలు మరియు మార్కెట్ సమ్మేళనం, మరియు అధిక మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల యొక్క క్లిష్టమైన రంగాలలో, ముఖ్యంగా సెమీకండక్టర్ రంగంలో సహకారం.

5. 12వ భారతదేశం జపాన్ బిజినెస్ లీడర్స్ ఫోరం (IJBLF) నివేదికను IJBLF సహ-అధ్యక్షులు ఇరువురు నాయకులకు అందించారు. భారతీయ మరియు జపనీస్ పరిశ్రమల మధ్య అభివృద్ధి చెందుతున్న భాగస్వామ్యాలను ప్రధానంగా పేర్కొంటూ, జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (JETRO) చైర్మన్ మరియు CEO శ్రీ నోరిహికో ఇషిగురో, స్టీల్, AI, స్పేస్, విద్య మరియు నైపుణ్యాలు, క్లీన్ ఎనర్జీ మరియు మానవ వనరుల మార్పిడులు వంటి రంగాలలో భారతీయ మరియు జపనీస్ కంపెనీల మధ్య సంతకం చేయబడిన వివిధ B2B MOUలను ప్రకటించారు.

టోక్యో

ఆగస్ట్ 29, 2025